


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 8 ఫిబ్రవరి 2026 పేజీలు 9


## ట్రాఫిక్ మార్షల్స్‌కు
# రూ.1 లక్ష ప్రమాద బీమా

**సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**





మాదాపూర్,మేజర్ న్యూస్ : ట్రాఫిక్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ భద్రతకు పెద్దపీట వేస్తూ సైబరాబాద్ పోలీసులు పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్ అందరికీ రూ.1 లక్ష ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., ప్రకటించారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో, స్కోర్ 10 సంస్థ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్/బీమా సౌకర్యం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈరోజు సైబరాబాద్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాఫిక్ మార్షల్స్ కు ఇన్సూరెన్స్ కార్డులను సీపీ అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనల అమలులో ట్రాఫిక్ మార్షల్స్ పోలీసులతో సమానంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వారికి చట్టబద్ధమైన అధికారాలు, అధికారిక గుర్తింపు కల్పించామన్నారు. ట్రాఫిక్ లో విధులు నిర్వర్తిస్తున్న మార్షల్స్కు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించాలానే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. బీమాతో పాటు మార్షల్స్ కు ప్రాథమిక చట్టపరమైన అంశాలు, "నో హాంకింగ్" వంటి అంశాలపై శిక్షణ నిర్వహిస్తామన్నారు. స్కోర్ 10 చైర్మన్ నారాయణ స్వరూప్ మాట్లాడుతూ.. సైబరాబాద్ ట్రాఫిక్ మార్షల్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. సామాజిక బాధ్యతతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ మార్షల్స్

మిగతా 2లో

## పోలీసుల ఆరోగ్యంపై
# సెమినార్

- బాలానగర్ పీఎస్‌లో 'స్ట్రోక్' అవగాహన సదస్సు
- పని ఒత్తిడితోనే ముప్పు నిపుణుల హెచ్చరిక




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: నిరంతరం పని ఒత్తిడిలో ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎన్‌సీ హాస్పిటల్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ సి. రమేష్ సూచించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులకు 'స్ట్రోక్ (పక్షవాతం) – నివారణా మార్గాల' పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఎదుర్కొనే మానసిక, శారీరక ఒత్తిడి వారిని స్ట్రోక్ బారిన పడేలా చేసే ప్రమాదం ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలను వివరించారు. స్ట్రోక్ వచ్చే ముందు కనిపించే ప్రాథమిక సంకేతాలను ఎలా గుర్తించాలో వివరించారు. స్ట్రోక్ వచ్చిన మొదటి కొన్ని గంటలు అత్యంత కీలకమని, సకాలంలో చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని తెలిపారు. ఆహారపు అలవాట్లు, క్రమం తప్పని వ్యాయామం, సరైన విశ్రాంతి ద్వారా స్ట్రోక్ ముప్పును ఎలా అరికట్టవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సిఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సిబ్బంది ఫిట్‌నెస్‌పై ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ సదస్సులో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, జిన్నోవా బయోఫార్మ ప్రతినిధులు నవీన్, ప్రశాంత్, ఆర్ఎన్‌సీ హాస్పిటల్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరిలో షాట్ సర్క్యూట్

- తృటిలో తప్పిన ఘోర ప్రాణ నష్టం–మంటలను ఆర్పడంలో వార్డు బాయ్ ప్రయత్నం
- మొదటి అంతస్తులోని వివిధ కేసుల్లో ఉన్న సీజెడ్ ప్రాపర్టీ విభాగంలో అగ్ని ప్రమాదం
- అగ్ని ప్రమాదంలో అహుతి అయిన విలువైన హార్డ్ డిస్కులు–డాక్యుమెంట్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్ నాంపల్లి పోలీస్ స్టేషన్ ప్రక్కనగల తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరిలో శనివారం ఉదయం షాట్ సర్క్యూట్‌వల్ల ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కార్యాలయ మొదటి అంతస్తులో వివిధ కేసుల్లో ఉన్న సీజెడ్ ప్రాపర్టీ విభాగంలోనే అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చాలా మేరకు విలువైన హార్డ్ డిస్కులు,డాక్యుమెంట్లు అగ్నికి అహుతి అయ్యాయి. సరిగ్గా ఉదయం 10.30 గంటలకు ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నట్లు తగిన సమాచారం లభించింది. సమాచారం అందుకున్న నాంపల్లి పోలీసులు వెంటనే అగ్ని మాపక అధికారులకు తగిన సమాచారం అందజేయగా, హుటాహుటీన ఐదు మేరకు ఫైరింజన్ వాహనాలు సంఘటన స్థలానికి చేరుకుని,మొదటి అంతస్థులో అగ్నిమాపక అధికార సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకునేందుకు సర్వశక్తులు ఒడ్డారు. ఈ సందర్భంగా మొదటి అంతస్థులో, కంప్యూటర్లు ఉండడమేగాక వివిధ కేసుల్లో ఉన్న సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఉదయం 10.30గంటలకు తగిన సమాచారం అందించడంతో ,హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకున్నారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ అంతా రెండవ అంతస్థులోనే ఉంది. మొదటి అంతస్థులో సెన్సిటీవ్‌గా ఉన్న ప్లాస్టిక్ వస్తువులుకూడా అగ్నికి కాలిపోయాయి. ఇదే అంతస్థులోగల కెమికల్ ల్యాబ్‌కి ఏలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. దీనివల్ల చాలా విలువైన హార్డ్ డిస్కులు డాక్యుమెంట్లు అగ్నికి అహుతి అయ్యాయి. అగ్ని ప్రమాదం సంభవించినపుడు నలుగురు ఉద్యోగులు లోపల ఉన్నారని, వారు ఆకస్మాత్తుగా మంటల బారినుంచి చాకచక్యంగా సురక్షితంగా బయటికి వచ్చారు.


మిగతా 2లో






# సన్నాహక సమావేశంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి





దుండిగల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఎన్నికలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలో ప్రధాన సమస్య రహదారులేనని, గత ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు, కోర్టు సమస్యలను పరిష్కరించి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్లు ఎంఎ ఫహీం, నరసింహ రెడ్డి, టీపీసీసీ స్పోక్‌పర్సన్ గౌరీ సతీష్, పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు సత్యనారాయణ రెడ్డి, పీసీసీ సభ్యులు సతీష్, చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి సమతా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పెంటయ్య గౌడ్, కుత్బుల్లాపూర్ సీనియర్ నాయకులు జలీల్ ఖాన్, రాధాకృష్ణ తదితరులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అంటుకున్న కరుణ రెడ్డి




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామ వాసి, కూకట్ పల్లి లోని జేఎన్టీయూహెచ్ హైదరాబాద్ లో కెమిస్ట్రీ లో ఫుల్ టైం పరిశోధన చేసి నేడు జరిగిన 14 వ స్నాతకోత్సవం లో వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పీహెచ్డీ పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ చిట్టిరెడ్డి వెంకటరమణ రెడ్డి పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తయింది. 14 వ స్నాతకోత్సవంలో పీహెచ్డీ పట్టా తీసుకున్నారు. కరుణ రెడ్డి జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ క్యాంపస్ లో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ చదివి యూనివర్సిటీ టాపర్ గా నిలిచి 7 వ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్ తీసుకుంది. యూనివర్సిటీ టాపర్ అయినందున డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ ఫెలోషిప్ అవార్డు కోసం సెలెక్ట్ చేశారు. జీఎస్టీ ఫెలోషిప్ తో 5 సం. రాల పాటు కెమిస్ట్రీ లో పరిశోధన చేశారు. కరుణ రెడ్డి భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, జేఎన్టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా శాడగొండ కరుణాకర్ రెడ్డి కూడా మ్యాథమెటిక్స్ లో పిహెచ్డిని 2014 సం.లోనే 5 వ స్నానకోత్సవం లో ఇదే జేఎన్టీయూహెచ్ నుండి పట్టా తీసుకున్నారు. భార్య భర్తలు ఇద్దరు ఒకటే జేఎన్టీయూహెచ్ నుండి పట్టాలు తీసుకోవడం విశేషం. కరుణ రెడ్డికి డాక్టరేట్ రావటం పై జేఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు, డిపార్ట్మెంట్ ఆచార్యులు ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాలు,మిత్రబృందం, హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యోగులకు ఉపయోగకరిగా దైనందిని రూపకల్పన

## గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్.

సోమాజిగూడ/మేజర్ న్యూస్: అధికారులు, ఉద్యోగులకు మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరికి రోజువారీ అవసరాలకు దైనందిని ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రెండువేల ఇరవై ఆరు సంవత్సరపు దైనందినిని ఆయన రవాణా శాఖ కమిషనర్ కె. ఇలంబర్తి, సంయుక్త రవాణా కమిషనర్ రమేష్, శివలింగయ్య, చంద్రశేఖర్ గౌడ్‌లకు బహూకరించారు. ఈ సందర్భంగా కృష్ణా యాదవ్ మాట్లాడుతూ, నియమ నిబంధనలు, సాధారణ సెలవులు, వేతన వివరాలతో పాటు వ్యక్తిగత సమాచారాన్ని కూడా ఒకే చోట భద్రపరుచుకునేలా ఈ దైనందిని రూపొందించామని తెలిపారు. రోజువారీ పనుల్లో ఇది హార్డ్ కాపీగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు ఏజిల్లా రెడ్డి, ఇతర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# సంక్షేమ సంఘం భవనం ప్రారంభోత్సవం




కర్మన్ఘాట్, మేజర్ న్యూస్ : భీమ నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. 25 లక్షలతో నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం భవనాన్ని శనివారం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,నరేష్, నరసింహ రెడ్డి,శ్రీనివాస్ గుప్తా,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ మార్షల్స్‌కు రూ.1 లక్ష ప్రమాద బీమా



**మొదటి పేజి తరువాయి :** రక్షణకు తమ సంస్థ స్కోర్ 10 తరుపున బీమా సౌకర్యం కల్పించడం సంతోషమన్నారు.మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా భద్రతను కాపాడడం లో ట్రాఫిక్ మార్షల్స్ పోలీస్ సిబ్బందితో సమానంగా అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీ హనుమంతరావు, ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఖాన్ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరిలో షాట్ సర్క్యూట్

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా వార్డు బాయ్ కృష్ణ మంటలను ఆర్పే ప్రయత్నం చేసే ప్రయత్నం చేశారు. మంటల తీవ్రత మరింత పెరిగిపోవడంతో, వార్డు బాయ్‌ను 108 అంబులెన్స్‌ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డి.సి.పి. శిల్పవల్లి,అగ్ని మాపక డి.ఎఫ్.ఓ. శ్రీరామ్‌దాస్‌లు మాట్లాడుతూ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరిలో మంటలు అదుపులోకి వచ్చాయని, మొదటి అంతస్థులోనిన వివిధ కేసుల్లో ఉన్న సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందని, చాలా విలువైన హార్డ్ డిస్కులు డాక్యుమెంట్లు అగ్నికి అహుతి అయ్యావని వారు తెలిపారు. మొదటి అంతస్తులోగల సెన్సిటీవ్‌గా ఉన్న ప్లాస్టిక్ వస్తువులు కాలిపోయావని, రెండవ అంతస్తులో ఉన్న కెమికల్ ల్యాబ్‌కి ఏలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదని వారు చెప్పారు. ఈ సందర్భంగా నాంపల్లి ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేసి, అగ్నిప్రమాదం మంటలను ఆర్పివేయడంలో ఫైర్ శాఖ సిబ్బందికి తమవంతు పాత్రను పోషించారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనుల తనిఖీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్.. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా ఆయనతో పాటు దక్షిణ మధ్య రైల్వే సిఏఓ/కన్‌స్ట్రక్షన్ ఎం. రణధీర్ రెడ్డి, సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ గోపాలకృష్ణన్ ఆర్, ఇతర సీనియర్ రైల్వే అధికారులు ఉన్నారు.జనరల్ మేనేజర్ స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనులను వివరంగా సమీక్షించారు. రైల్వే స్టేషన్ కు రెండు వైపులా, ప్లాట్‌ఫామ్ నెం. 1-ప్లాట్‌ఫామ్ నెం. 10 వైపున జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లు, వెయిటింగ్ హాళ్లు, ప్లాట్‌ఫామ్‌ల పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. తరువాత నిర్మాణం చేయబోయే బుకింగ్ ఆఫీస్, పార్కింగ్, స్టేషన్ ప్రాంగణంనకు సంబంధించిన పనులను కూడా ఆయన పరిశీలించారు. పునరాభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికలు, పురోగతిలో ఉన్న పనులను గురించి అధికారులు వివరించారు. ప్రాజెక్టును, ప్రయాణీకుల సౌకర్యాలను సకాలంలో పూర్తి చేయడానికి పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. భద్రత, రక్షణను పాటిస్తూనే ప్రయాణీకుల సులభమైన రాకపోకలను కల్పించడానికి తీసుకున్న సమగ్ర చర్యల గురించి కూడా సికింద్రాబాద్ డివిజన్ అధికారులు వివరించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రధాన మౌలిక సదుపాయాల మార్పులతో కూడిన పునరాభివృద్ధి పనులు కొనసాగుతున్న సమయంలో, సమర్ధవంతమైన జనసమూహ నిర్వహణ, మెరుగైన భద్రతా చర్యలు, పటిష్టమైన ప్రయాణీకుల సహాయ యంత్రాంగాలను అమలు చేయడం ద్వారా ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని కనిష్ట స్థాయికి తగ్గించాలని అధికారులను ఆదేశించారు .

# విద్యార్థులు తెలుగు భాషపై మక్కువ చూపాలి

## సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు నాదెండ్ల పాపారావు



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఎస్వీఎం అమేజింగ్ కిడ్స్ సరస్వతి విద్యా మందిర్ పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో అంగరంగ వైభవంగా కార్యక్రమం జరిగింది. ఈ పాఠశాల వార్షికోత్సవానికి బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి హాజరై పలు పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సరస్వతి పాఠశాల కార్యదర్శి నాదెండ్ల పాపారావు విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ పై మక్కువ చూపుతున్నారని తల్లిదండ్రులు ఇంగ్లీష్ తో పాటు తెలుగు భాషను కూడా విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. తెలుగు భాష పరిజ్ఞానంతో విద్యార్థులు భావిభారత పౌరులు కావచ్చు అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి విద్యార్థులకు తాను పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి డి వి ఆర్ కె ఆచార్యులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో కోశాధికారి యుగంధర్ ఆచారి, విమల, పావని తదితరులు పాల్గొన్నారు.

# సాయి లత మోడల్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల సేవలు
- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహణ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : షాపూర్ నగర్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్‌లో ఉన్న సాయి లత మోడల్ స్కూల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యుల సౌజన్యంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సాధారణ వైద్యం, గుండె వైద్యం, కంటి వైద్యం, దంత వైద్యం, స్త్రీ వైద్యంతో పాటు పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే చికిత్స అవసరమైన వారికి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహిస్తామని వైద్య నిపుణులు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించడం సంతోషకరమని లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బిర్రు ఆంజనేయులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి లత మోడల్ స్కూల్ కరస్పాండెంట్ అర్చన, ప్రిన్సిపాల్,



లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ దయాకర్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సిహెచ్. నరసింహులు గౌడ్, భాష, సంజయ్ గాంధీ నగర్ బస్తీ నాయకులు లక్ష్మీనారాయణ, రాజలింగం, భద్రప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గేటెడ్ కమ్యూనిటీల భద్రతపై గచ్చిబౌలి పోలీసులు ప్రత్యేక సమావేశం






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ సభ్యులు, సెక్యూరిటీ ఇన్‌చార్జ్‌లతో పోలీస్ అధికారులు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భద్రతా వ్యవస్థలను మరింత కట్టుదిట్టం చేసి, నివాసితుల రక్షణను బలోపేతం చేయడమే సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సందర్శకులను పరిశీలన, వాహనాల తనిఖీలు, సీసీటీవీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, అత్యవసర పరిస్థితుల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదనంగా, పనిమనుషుల ప్రవేశనిష్క్రమణ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, పోలీసులు పర్యవేక్షణకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. సెక్యూరిటీ సిబ్బంది క్రమశిక్షణ, సద్వర్తన పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గేటెడ్ కమ్యూనిటీ ప్రతినిధులు భద్రతా చర్యలను కచ్చితంగా అమలు చేసి, పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యమని, సమాజంపోలీసుల సమన్వయంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# చెరిపేస్తే చరిత్రలో చెరిగే పేరు కాదు గాంధీజీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : చరిత్రలో చెరిపేస్తే చెరిగే పేరు కాదు గాంధీజీ ,దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మాగాంధీని మతోన్మాది నాథురం గాడ్సే ఆర్ఎస్ఎస్ ప్రోత్సాహంతో ఆనాడు హత్య చేయడం జరిగింది , ఇప్పుడు దేశంలో పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరు తీసేయడం అత్యంత దుర్మార్గమనీ డాక్టర్ పెడమర్తి రవి అన్నారు .శనివారం బషీర్బాగ్ లోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా మహనీయుల పేర్లు తీసేయడం, స్కాలర్షిప్లు తీసేయడం పరిపాటిగా మారిందని ఆవేదన చెందారు. పార్లమెంటు జరుగుతున్న సమయంలో ప ప్రతిపక్ష నేత ను మాట్లాడనీయకపోవడం బిజెపి నియంత విధానానికి ప్రత్యక్ష నిదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు బొమ్మరసమ్మయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమకారుల సంఘం కోఆర్డినేటర్ ఎండి రహీం, మాదిగ చేసి యూత్ ప్రెసిడెంట్ నక్క మహేష్, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ సీనియర్ నాయకులు బోయినలేష్ బోయినలేష్ మాడుగుల శివ గాదే వెంకట్ ,జోగు గణేష్, ధనరాజ్ జోగు గణేష్,అంజి, దేవరకొండ నరేష్ పాల్గొన్నారు

## ఆకట్టుకున్న దేవతార్చన భరత నాట్య నృత్య ప్రదర్శన



కొండాపూర్,మేజర్ న్యూస్ : పలువురు భరత నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ప్రముఖ భరత నాట్య గురువు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నారాయణి నాట్యాలయ మినీ ఆడిటోరియంలో నిర్వహించిన దేవార్చన భరత నాట్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నృత్యకారులు ఊర్విజ, సోమవిధిగ్న, ఓహన, అవ్యా, హర్షిత, రుచితలు గణేశ కౌతం, జతీశ్వరం, శబ్ధం, పద వర్ణం, గంగా కీర్తనం, శివ కీర్తనం, దేవి కీర్తనం, క్షత్రియ పదం, తిల్లాన, మంగళం అంశాలు భరత నాట్య నృత్య రూపకం లో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

# నా సగం ఈ జగం!



వెంకటసాయి – అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ లో డిప్లొమా సివిల్( 3వ సంవత్సరం) చదువుతున్నాడు. సాహిత్యం పాటలపై సహజంగా ప్రతిభ చూపుతున్నాడు. సినిమా కథలు రాయడం సినిమాకు పాటలు రాయడం లక్ష్యంగా ప్రతిభ కనబర్చడం అభినందనీయం. నా సగం ఈ జగం – అంటూ వెంకట సాయి రాసిన పాట విడుదలైంది. ఈ పాట విడుదలైన రోజే హిట్ సాంగ్ అని టాక్ రావడం పెద్ద విజయం గా చెప్పవచ్చు ! ఈ పాట పల్లవే సినిమా టైటిల్. మిర్యాలగూడాకు చెందిన వెంకట సాయి ఈ సినిమాకు స్వయంగా కథ అందివ్వడం విశేషం!!:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం :

### తుక్కుగూడలో నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 7): చదువుతో పాటు క్రీడాల్లో రాణించిన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని ఎంపీడీవో శైలజా అన్నారు. శనివారం తుక్కుగూడ జిల్లా ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి పోటీలను ఎంఈవో కస్నా నాయక్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలను తమ దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులను తమ ప్రతిభాను చూపించి జిల్లా ,రాష్ట్ర, జాతీయ అంర్జాతీయ స్థాయి పేరు ప్రఖ్యాతలు సాధించాలని తెలిపారు. సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు తమక నచ్చిన క్రీడాలకు సంబంధించిన కొత్త కొత్త విషయాలను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM - JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, AT: MALKAJGIRI**
**O.S. No. 24 OF 2026**

**Between:**
**Nampally Padmavathy,**
W/o. Nampally Manohar, D/o. Late Naloju Narsingh Rao, Aged about 57 years, Occ: Teacher, R/o. H.No. 32-66/7/3, Balaji Colony, R.K.Puram, Malkajgiri, Medchal-Malkajgiri District-500056.
**...Plaintiff**
**A N D**
**1) The Tahsildar,** Malkajgiri Mandal, Medchal- Malkajgiri District.
**2) All Concerned ...Defendants**
To,
**All Concerned (D2)**
Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of **Late Naloju Narsingh Rao,** who died intestate on **05.10.2015.** Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on **25.02.2026** at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.
**(BY ORDER OF THE HON'BLE COURT)**
Sd/- **Y.V. RAMANA MURTHY,**
Advocate,
Opp: Sub Registrar Office, Vajpayee Nagar, Neredmet X Road, Secunderabad.
**Mob: 9849727030**

# మానవత్వానికి మరో పేరు పాపన్న గౌడ్

## నిరాశ్రయురాలికి కొత్త జీవితం ఇచ్చిన కమ్యూనిటీ ఆర్గనైజర్





కూకట్ పల్లి మేజర్ న్యూస్: సమాజంలో ఎవరికీ కనిపించకుండా జరిగే సేవలే నిజమైన సేవలని నిరూపించే ఘటన ఇది. దీన్ దయాల్ నగర్ బస్తీలో ఐదేళ్లుగా రోడ్లపైనే జీవనం గడుపుతున్న ఒక నిరాశ్రయురాలికి ఆశ్రయం కల్పించడంలో ఆల్విన్ కాలనీ సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్న గౌడ్ చూపిన మానవత్వం పలువురికి ఆదర్శంగా నిలిచింది. రహీమాబీ (సుమారు 5560 సంవత్సరాలు) ఆరోగ్యం బాగున్న రోజుల్లో కాయకష్టం చేసుకుని అద్దె ఇంట్లో జీవించింది. అనారోగ్యం ముదిరిన తర్వాత ఆదాయం కోల్పోయి, అద్దె చెల్లించలేని పరిస్థితిలో ఇంటి నుంచి బయటకు రావాల్సి వచ్చింది. దిక్కుతోచని స్థితిలో అదే బస్తీలో రోడ్లపైనే నివసిస్తూ, వర్షంఎండను తట్టుకుంటూ, స్థానికులు పెట్టిన ఆహారంతో జీవనం సాగించింది. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా చూసిన బస్తీ వాసులు, ముఖ్యంగా స్థానిక మహిళలు, ఆమెను ఒంటరిగా వదలకుండా ఆదుకున్నారు. అయితే శాశ్వత పరిష్కారం అవసరమని భావించిన వారు, తమ సమస్యను ఆల్విన్ కాలనీ సర్కిల్ కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్న గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన పాపన్న గౌడ్, రహీమాబీ పరిస్థితిని స్వయంగా పరిశీలించి, ఆమెకు ఆశ్రయం కల్పించాల్సిన బాధ్యతను తనపై తీసుకున్నారు. సంబంధిత స్వచ్ఛంద సంస్థలతో సంప్రదింపులు జరిపి, కూకట్ పల్లిలోని అమర ఫౌండేషన్‌తో సమన్వయం సాధించి, ఆమెను ఆశ్రమానికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఈరోజు ఆమెను అమర ఫౌండేషన్ ఆశ్రమానికి తరలించి నివాసం, ఆహారం, సంరక్షణ అందేలా చేశారు. ఇన్ని రోజులుగా రహీమాబీకి ఆహారం అందించిన స్థానిక మహిళలు, ఆమెను ఆశ్రమానికి తీసుకువెళ్తున్న సమయంలో కన్నీరు పెట్టుకోవడం ఈ సంఘటనలోని మానవీయ కోణాన్ని మరింత లోతుగా చూపించింది. వారి మానవత్వానికి పాపన్న గౌడ్ సేవాభావం తోడై ఒక నిరాశ్రయురాలికి కొత్త ఆశను ఇచ్చింది. ఈ సందర్భంగా అధికారులు, స్థానిక నాయకులు పాపన్న గౌడ్‌ను అభినందిస్తూ, సమాజంలోని బలహీన వర్గాల పట్ల ఆయన చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. “మానవసేవే మాధవసేవ. దేవుడు ఎక్కడో కాదు ఆపదలో ఉన్న సాటి మనిషికి చేయూతనిచ్చే చేతుల్లోనే దేవుడు ఉంటాడు” అనే భావనకు పాపన్న గౌడ్ సేవలు సజీవ ఉదాహరణగా నిలుస్తున్నాయని వారు వ్యాఖ్యానించారు. సాటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు స్పందించే గుణం ప్రతి ఒక్కరిలో పెంపొందితేనే సమాజం మరింత మానవీయంగా మారుతుందని, పాపన్న గౌడ్ వంటి సేవాభావంతో ముందుకు వచ్చే వారు మరింత మంది అవసరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## వినాయక్ నగర్ డివిజన్‌లో ఒకే రోజు...రూ 1 కోటి 87 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

**జె కె కాలనీ లో రూ 1.32 కోట్లతో బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం.**

**ఎంపీ ఈటల రాజేందర్ నిధులతో మహిళా భవన్ , కమ్యూనిటి హాల్ నిర్మాణం : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో వినాయక్ నగర్ డివిజన్ అభివృద్ధి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నా రు. శనివారం ఆమె, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జె కె కాలనీ లో కార్పొరేటర్ నిధుల తో రూ 1.32 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా బాక్స్ డ్రైన్ పనులను ఆమె, కాలనీ వాసులతో కలిసి భూమి పూజ చేశారు. అదే విధంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంజూరు చేసిన రూ 25 లక్షల నిధులతో పలు కాలనీలలో వివిధ అభివృద్ధి పను లకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా శివానగర్ ఫేస్ -1 లో మహిళా భవన్, వినాయక్ నగర్ లైన్ నెంబర్ -25 లో బుడగ జంగం వారి కమ్యూనిటీ హాల్ డెవలప్మెంట్ పను లకు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కొబ్బరి కాయలు కొట్టి ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు కార్పొరేటర్ నిధులతో జెకె కాలనీలో రూ 1.32 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభించుకోవటం పట్ల కాలనీ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే, పలు కాలనీలలో మహిళాభవన్ , కమ్యూనిటి హాల్ నిర్మాణానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎంతో సహకరించారని, తన ఎంపీ ల్యాండ్ నుంచి నిధులు కేటాయించారని తెలిపారు. శివాన గర్ లో మహిళా భవన్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, వినాయక్ నగర్ లైన్ నెంబర్ -25 లో బుడగ జంగం వారి



కమ్యూనిటీ హాల్ డెవలప్మెంట్ కు 15 లక్షలు రూపాయలు ఎంపీ రాజేందర్ మంజూరు చేసినందు కు ఆయనకు, డివి జన్ ప్రజల తరుపున కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ సాగర్, వెంకటేష్, జె కె కాలనీ వాసులు టిల్లు యాదవ్, రాముయాదవ్, సాయి సురేష్, దరమేష్ యాదవ్, లత, ఝాన్సీ, దీపక్, శివానగర్ కాలనీ ప్రెసిడెంట్ అంజయ్య, పరమేష్, దినేష్ వెంకటేశ్వర్లు, మల్లేష్ యాదవ్, సోమనాథ్, వెంకటేష్, శంకరాచారీ, అనసూయ, సుమ, బీజేపీ నాయ కులు ఓం ప్రకాష్, సాయి, జగదీష్, నరేందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## జియాగూడ ఇమాంపురాలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించిన జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోహిని దర్శన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ఃజియాగూడ ఇమాంపు రాలో కార్పొరేటర్ బడ్జెట్‌లో రూ. 20లక్షల వ్యయంతో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్‌బోహిని దర్శన్ భూమి పూజచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారా యణ,సంఘం ప్రతినిధులు డి. సంతోష్‌కుమార్, వై.యాదయ్య,డి. లక్ష్మినారాయణ, మధిర మహేందర్, ఆర్. బాలకిషన చాట్ల రాజేష్, రాజుఎ,, ఎం.ప్రేమ్‌కుమార్, బి.జె.పి. నాయకులు మనీష్ జైన్,మురళి, జగదీష్,రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మేరా యువ భారత్ కార్యక్రమాలు ఎంతో అభినందనీయం-డి.ఆర్.ఓ. వెంకటాచారి....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తమిళనాడు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 37 మంది యువత శనివారం జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ వెంకటాచారిని వారు ప్రత్యేకంగా కల్సినారు. అందుకు డి.ఆర్.ఓ. వారితో ప్రత్యేకంగా సంభాషించారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ కేంద్రం హైదరాబాద్ నిర్వహించిన 5 రోజుల అంతర్‌రాష్ట్ర యువజన ఏక్చేంజ్ కార్యక్రమం-2026లో భాగంగా నిర్వహించారు. “ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్” అనే స్ఫూర్తి దాయక నివాదంతో ఫిబ్రవరి,3వ తేదినుంచి 7వ తేదివరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిని వారికి పరిచయం చేయడం,శిక్షణా తరగతులు వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా దిద్దాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ క్యార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కెరీర్ మార్గదర్శకత్వం,నైపుణ్యాభివృద్ధి,వ్యక్తిత్వ వికాసం,ఒత్తిడి నిర్వహణ, సైబర్ భద్రత,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన పథకాలు,ఎన్‌డిఆర్ఎఫ్‌ద్వారా విపత్తు నైపుణ్యాలను అందించడం జరిగింది. వీరందరికి బిర్లా మందిర్,బిర్లా సైన్స్ మ్యూజియం,చార్మినార్, గోల్కొండ ,సాలార్‌జంగ్ మ్యూజియం,నాంపల్లి ఏగ్జిబిషన్, ఎస్.ఐ.ఆర్.డి. గ్రామీణ సాంకేతిక పార్క్,రాష్ట్రపతి నిలయం వంటి హైదరాబాద్‌లోని పర్యాటక ప్రదేశాను కూడా సందర్శింపజేశారని జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి కుష్బూ గుప్తా,కార్యక్రమ పర్యవేక్షకుడు ఈ. యాదగిరి,మై భారత్ వాలంటీర్లు డి. మనోజ్‌ఖన్నా,శివకుమార్, తరుణ్,ప్రకాష్, జగన్,తమిళనాడుకు చెందిన యువ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో ఫైనల్ గెలిచిన క్రికెట్‌ను జట్టును అభినందించిన బిజెపి రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రధానమంత్రి సంసద్ కేల్ మహోత్సవంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఫైనల్‌లో గెలుపొందిన బౌద్ధనగర్ డివిజన్ క్రికెట్ టీంను అభినందించిన రవిప్రసాద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

## ఫిభ్రవరి 12 దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఆటోనగర్‌లో కార్మికులకు కరపత్రాలు పంచిన సిఐటియు నాయకులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఫిభ్రవరి 12 వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతు ఆటోనగర్ పారిశ్రామిక వాడలో ఉన్న టిసిఐ కార్మికులకు సమ్మె కరపత్రాలను సిఐటియు నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, హయత్‌నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య పాల్గొని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులకు ఉరితాళ్లుగా మారుతాయని, కార్మికులకు ఉద్యోగ బధ్రత పోతుందన్నారు. 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందని, సమ్మె చేసే హక్కును కోల్పోతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ బిల్లును ఉపసంహరింపచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిసిఐ కార్మికులు సుదీర్, దయానంద్, ధనాజీ బిరదర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ డివిజన్‌లో స్టార్మ్ వాటర్ లైన్ పనుల పరిశీలన

## నాణ్యతతో, వేగంగా పనులు పూర్తి చేయాలి: కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



హైదర్ నగర్ మేజర్ న్యూస్:హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం దారిలో సుమారు రూ.50 లక్షల అంచనాతో పునర్నిర్మాణం జరుగుతున్న స్టార్మ్ వాటర్ లైన్ పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో పాటు కాలనీ వాసులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. పరిశీలన అనంతరం కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ, పునర్నిర్మాణం జరుగుతున్న స్టార్మ్ వాటర్ లైన్ పనులు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కాలనీల్లో ఏ చిన్న సమస్య తన దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. హైదర్ నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, అన్ని రంగాలలో కాలనీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. సమస్యలేని, ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తామని అన్నారు. అలాగే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన ప్రజా జీవనానికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. హైదర్ నగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన అగ్రగామి డివిజన్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికలు పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఏజెంట్లతో బీజేపీ సమీక్ష సమావేశం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఏజెంట్లతో సమీక్ష సమావేశం సోమవారం విజయవంతంగా నిర్వహించారు. 18 వార్డులకు సంబంధించిన పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఏజెంట్లు పాల్గొన్న ఈ సమావేశం బీజేపీ మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజస్థాన్ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, బీడీఏ మాజీ చైర్మన్ వాలి హాజరై, పోలింగ్ రోజు పాటించాల్సిన విధివిధానాలు, బూత్ స్థాయిలో నిర్వర్తించాల్సిన బాధ్యతలు, ఓటర్లను సమర్థవంతంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చే వ్యూహాలపై విపులంగా దిశానిర్దేశం చేశారు. పోలింగ్ రోజున ప్రతి ఏజెంట్ అప్రమత్తంగా ఉండి, ఒక్క ఓటు కూడా వృథా కాకుండా క్రమశిక్షణతో పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పారదర్శక పాలన అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని అన్నారు. మున్సిపల్ స్థాయిలో కూడా ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపగల సామర్థ్యం బీజేపీకే ఉందని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ బలంగా ఉందని, కార్యకర్తల సమిష్టి కృషితో చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ విజయం సాధించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల సహ ఇంచార్జ్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ వెంకట రమణ రెడ్డి, యువ నాయకులు వైభవ్ రెడ్డి, స్థానిక బీజేపీ నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఏజెంట్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయి నగర్ కాలనీలో సీసీ రోడ్ల ప్రారంభం

కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ :లింగోజిగూడ డివిజన్ సాయి నగర్ కాలనీలో 43 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్లను జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. కార్పొరేటర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం, వర్షపు నీటి ప్రవాహం కారణంగా దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేసి, కాలనీ వాసులకు సౌకర్యంగా ఉండే విధంగా నూతన సీసీ రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.సాయి నగర్ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, సుందరీకరణ పనులను ఎప్పటికప్పుడు చేపడుతూ కాలనీని శుభ్రంగా, అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు తన వంతు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా, నీటిని వృథా చేయకుండా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు



సత్యనారాయణ గౌడ్, శ్యామ్ సుందర్, భీమ్, రెడ్డి, శివ కుమార్, రవీంద్రనాథ్, ధాన్పాల్ రెడ్డి, వేణు, అనిల్ నాయకులు, శ్రీధర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ఉమేష్, వెంకట్, జుపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐపి యన్ బిఓఎ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి పీఎన్‌బీ బ్రాంచ్‌లో సిఎస్ఆర్ ఉచిత ఆరోగ్య శిబిరం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్ ఇండియా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ సికింద్రాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో సి ఎస్ ఆర్ కార్యక్రమాలలో భాగంగా కూకట్ పల్లి భాగ్యనగర్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ బ్రాంచ్‌లో ఉచిత ఆరోగ్య తనిఖీ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరంలో బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు సహా సుమారు 100 మందికి వివిధ విభాగాలకు చెందిన వైద్య సేవలు అందించగా, పాల్గొన్నవారు శిబిరం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని మూడు ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థల సహకారంతో నిర్వహించారు. యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ ద్వారా కంటి వైద్య పరీక్షలు, క్లోవ్ డెంటల్ ద్వారా దంత ఆరోగ్య సేవలు అందించారు.ఈ సి ఎస్ ఆర్ కార్యక్రమానికి ఎఐపి యన్ బిఓఎ సికింద్రాబాద్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ బృందం నాయకత్వం వహించింది. ఈ కార్యక్రమంలో సర్కిల్ సెక్రటరీ ? డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం. శివమోహన్, సర్కిల్ ప్రెసిడెంట్ వై. మంజునాథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ. సాంబ శివరావు, ట్రెజరర్ సి. శ్రీకాంత్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. యశోద హాస్పిటల్స్ నుండి డాక్టర్ గోపీనాథ్ కిరణ్ కుమార్ సాంకేతిక సహకారం, వైద్య సమన్వయం అందించడం ద్వారా శిబిరం సజావుగా, విజయవంతంగా నిర్వహించే ందుకు కీలక పాత్ర పోషించారని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు.బ్యాంక్ సిబ్బంది, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి సి ఎస్ ఆర్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఎఐపి యన్ బిఓఎ నాయకులు తెలిపారు.

# కమ్యూనిటీ హాల్ ప్రారంభం!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ముషీరాబాద్ నియోజకవర్గం లోని గాంధీనగర్ డివిజన్ లోని సంజీవ్ నగర్ కమ్యూనిటీ హాల్ రెండవ అంతస్తు 14 లక్షల వ్యయంతో / జవహర్ నగర్ ఎస్ ఆర్ టి కమ్యూనిటీ హాల్ రెండవ అంతస్తు శంకుస్థాపన 30 లక్షల వ్యయంతో పనులను బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు కిషన్ రెడ్డి తో కలిసి పనులను ప్రారంభించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ , స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జయసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్ మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడా పోటీలు




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : క్రీడా పోటీలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ తనను తాను రక్షించుకునే విధంగా నమ్మకం కలిగిస్తాయని తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్, చైర్మన్, మహేశ్వర్,, జనరల్ సెక్రెటరీ ,మీర్ వహాజ్ అలీ ఖాన్,కోషాధికారి,మారుతి వరప్రసాద్ అన్నారు. 9 వ తెలంగాణ స్టేట్ తైక్వాండో ఛాంపియన్షిప్ ,సబ్ జూనియర్ సీనియర్,2026 పోటీలు గచ్చిబౌలి స్టేడియం లోని,ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, ఆయన హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొంది చుకోవచ్చున్నారు. పిలలో,వారిని ఉత్తమ క్రీడా కారులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని వారు సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 600,మంది పాల్గొనగా విజేతలకు, వర్కింగ్ ప్రెసిడెంట్,గుర్రం కృష్ణ ,,నరసింహ, బి. కృష్ణ, రమేష్,సర్టిఫికేట్లు,,అందజేశారు క్రీడాకారులు పాల్గొన్నారు

## రాజకీయాలను వృత్తిగా చేపడితేనే రాజ్యాధికారం

### ఏఐబీఎస్పీ నేషనల్ కో-ఆర్డినేటర్ డా. జె. పూర్ణచంద్రరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎస్సీ, ఎస్టీ, బీసీలు రాజకీయాలను వదిలేయకుండా వృత్తిగా చేపట్టి నాయకులుగా ఎదగాలని రిటైర్డ్ డీజీపీ, ఏఐబీఎస్పీ నేషనల్ కో-ఆర్డినేటర్ డా. జె. పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. రాజకీయాలను అర్థం చేసుకుని ఆచరణలో పెట్టినప్పుడే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. శనివారం హైదరాబాద్ లకిడికాపూల్‌లోని మీడియా సెంటర్, డౌన్ టౌన్ మాల్‌లో బీసీ టైమ్స్ అధ్యక్షుడు సంగెం సూర్యా రావు అధ్యక్షతన రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, మన ఓటు విలువను గుర్తించి మన నాయకులు ఎవరో స్పష్టత తెచ్చుకోవాలని అన్నారు. అంబేద్కర్, పూలే, కాన్షీరామ్, పెరియార్‌లే బహుజనుల నిజమైన నాయకులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, మాస్టర్జీ, పిడమర్తి రవి తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
ఆదివారం 8 ఫిబ్రవరి 2026

# జనరంజకంగా పాండవోద్యోగము నాటక ప్రదర్శన

## విశ్రాంత విధ్యాధికారి ఏటుకూరి కృష్ణ బ్రహ్మానందంను సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన కవులు, కళాకారులు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవిశ్రాంత విద్యా శాఖాధికారి ఏటుకూరి కృష్ణ బ్రహ్మానందం 98వ పుట్టిన రోజును పురస్కరించుకొని శ్రీ చోడేశ్వర నాట్య కళా మండలి వారి సమర్పణలో శ్రీ త్యాగరాయ గాన సభ వారి సౌజన్యంతో నిర్వహించిన పాండవోద్యోగము పౌరాణిక పద్య నాటకం జనరంజకంగా జరిగింది. ఆహుతులను ఆలరించిన మయసభ, శయన దృశ్యం ఘట్టాల ప్రదర్శన లో శ్రీ కృష్ణుడుగా మల్లాది వెంకటరమణ, దుర్యోధనుడుగా ఎన్. రామారావు, అర్జునుడుగా వి.పి.కె బసవయ్య లు నటించి ప్రేక్షకులను మెప్పించారు. కార్యక్రమంలో భాగంగా విశ్రాంత విద్యా శాఖాధికారి ఏటుకూరి కృష్ణ బ్రహ్మానందంను కళాకారులు, అభిమానులు శాలువాలతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపారు. ఉపాధ్యాయుడుగా, లెక్షరర్‌గా, ప్రొఫెసర్‌గా ఉన్నతాధికారిగా విశిష్ట సేవలు అందించిన ఏటూకూరి సేవలను ఈ సందర్భంగా అభిమానులు, సహచరులు కొనియాడారు. సభ కార్యక్రమంలో శ్రీ త్యాగరాయ గాన సభ అధ్యక్షులు వియస్. జనార్దనమూర్తి, విశ్రాంత ప్రిన్సిపాల్ పి. పూర్ణచంద్రరావు, సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, జి.వి.ఆర్ ఆరాధన ప్రధాన కార్యదర్శి వి.వి రాఘవరెడ్డి, టి.జి. ట్రాన్స్‌కో డైరెక్టర్ నర్సింగరావు, ఆరాధన వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్య, పురాకృతి రంగస్థల కళావేదిక ఉపాధ్యక్షులు పుట్రేవు నీలకంఠేశ్వర్‌రావు, అలకాపురి సత్య సాయిబాబా



ట్రస్ట్ ప్రతినిధి కూచిమంచి సూర్యనారాయణమూర్తి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఏటుకూరి చంద్రకిషోర్, ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత అధికారి పి. లక్ష్మినారాయణ, ఏటుకూరి ప్రసాద్, ఏటుకూరి శ్రీనివాస్, ఏటుకూరి భరద్వాజ్, పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జుననగర్ కాలనీలో ఓపెన్ జిమ్ పనులకు శంఖుస్థాపన

## కార్పోరేటర్ రాగులను సత్కరించిన కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అందులో భాగంగా మల్లికార్జుననగర్ కాలనీ పార్క్‌లో ఏర్పాటు చేయనున్న ఓపెన్‌జిమ్ పరికరాల ఏర్పాటుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవ ర్గంలో ఏ డివిజన్‌ను అభివృద్ధి చేయని విధంగా వనస్థలిపురం డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశానన్నారు. కేవలం పైప్ లైన్ పనులకే 2 కోట్ల రూపాయలు వెచ్చించామని తెలిపారు. వనస్థలిపురం డివిజన్‌లో ని ఏ కాలనీని చూసినా కూడా నీరు నిల్వ ఉండకుండా చేశానన్నారు. కాలనీల వాసుల అండదండలు, ఆశీర్వాదంతో డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయగలిగానని కార్పోరేటర్ తెలిపారు. ప్రతి కాలనీలో అన్ని రోడ్లను సుందరంగా తీర్చి దిద్దానని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పోరేటర్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ పాశం అశోక్‌గౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం డైరెక్టర్ కవిత, మల్లికార్జుననగర్ కాలనీ అధ్యక్షుడు ఏనుగు నర్సిరెడ్డి, గౌరవాధ్యక్షులు ప్రేమ్ కుమార్, సలహాదారులు వెంకట్‌రెడ్డి, విఠలయ్య, మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. సాయిచరణ్, కోశాధికారి ఎండి షరీఫ్, సంయుక్త కార్యదర్శి యండి మహ్మద్, నిర్వహణ కార్యదర్శి భగవంతరెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో రూ .10 కోట్ల 38 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన..పాల్గొన్న కార్పొరేటర్లు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పరిధిలోని గుల్ మోహర్ కాలనీ, నల్లగండ్ల విలేజ్ ,నల్లగండ్ల హుడా కాలనీ, సాయి రాం కాలనీ, డైమండ్ హైట్స్, గోపన్ పల్లి తండా, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ, గౌల్ దొడ్డి, కేశవ నగర్, నానక్ రాం గూడ,ఖాజాగుడా, మధుర నగర్,రాయదుర్గం, వినాయక నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, వరద నీటి కాలువ నిర్మాణ పనులకు,కమ్యూనిటీ హాల్ నిర్మాణం,స్మశాన వాటిక, థీమ్ పార్క్, ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులకు రూ.10 కోట్ల 38 లక్షల 50 వేల రూపాయలతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం వార్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సంఘం ప్రమాణ స్వీకారం



కర్మన్ఘాట్, మేజర్ న్యూస్ : లింగోజిగూడ డివిజన్ గ్రీన్ పార్క్ కాలనీలో భాగ్యనగర్ మహిళా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహిళల సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సంఘాలు సేవా కార్య క్రమాల్లో ముందుండాలని కోరారు. మహిళల అభ్యున్నతికి తన వంతు సాకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్ కాలనీ లో నూతన సిసి రోడ్డు పనుల నిర్మాణానికి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంఖుస్థాపన చేశారు. చైతన్యనగర్ కాలనీలో 32 సిసి కెమెరాలను వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ మహేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సిసి కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా సిసి కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చున్నారు. రాత్రింభవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్.ఐ అనిల్‌రెడ్డి, గౌతమ్, కాలనీ అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, జలందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కార్యదర్శి యాదయ్య,చ కోశాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ స్పా మసాజ్ కేంద్రాలపై పోలీసుల దాడులు

### వసంత నగర్‌లో ఏ హెచ్టియు, కేపీహెచ్బీ పోలీసుల తనిఖీలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాస ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అక్రమ స్పామసాజ్ కేంద్రాలపై పోలీస్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. వసంత నగర్ కాలనీ వాసులు శు క్రవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (మహిళల భద్రతా విభాగం) కి ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు ప్రారంభమయ్యాయి. ఫిర్యాదు మేరకు శనివారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ , కేపీహెచ్బీ పోలీసుల సంయుక్తంగా వసంత నగర్ ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశ్రీ ఆయుర్వేదిక్ క్లినిక్ అండ్ స్పాపై దాడులు నిర్వహించి అక్కడ ఉన్న పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. కేపీహెచ్బీ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు స్పామసాజ్ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అయితే అదే ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జయశ్రీ ఆయుర్వేదిక్ క్లినిక్ అండ్ స్పా మసాజ్ కేంద్రం యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. నివాస ప్రాంతాల్లో అక్రమంగా నడుస్తున్న స్పామసాజ్ కేంద్రాలు మహిళల భద్రతకు ముప్పుగా మారుతున్నాయని, ఇలాంటి కేంద్రాలను శాశ్వతంగా మూసివేయాలని స్థానికులు పోలీస్ అధికారులను కోరారు.

# డబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసుల ఇళ్లను గత 2 ఏళ్ల క్రితం అధికారులు నిర్ధాక్షణంగా కూల్చివేసిన నాటి నుండి బస్తీ వాసులతో కలిసి చేసిన పోరాటానికి ఫలితం దక్కిందన్నారు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ రెండేళ్లు గా బాధితులకు అండగా ఉంటూ,అనేక సార్లు ప్రభుత్వ అధికారులు హైదరాబాద్ కలెక్టర్,ఆర్డీఓ,ఎంఆర్ఓ చుట్టూ తిరిగిన అనంతరం బిజెపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ ఎం పి డాకె లక్ష్మణ్ ప్రత్యేక చొరవతో,జిల్లా ఇన్చార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారి సహకారంతో ఎట్టకేలకు బాధితులకు డబుల్ బెడ్ ఇళ్లు మంజూరు కావడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.వరుసగా కలెక్టర్ తో సమీక్షిస్తూ,అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ఇళ్ళు మంజూరు చేయించిన అనంతరం శనివారం కలెక్టర్ గారి ఆమోదంతో, ముషీరాబాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో పట్టాల ప్రోసీడింగ్ ప్రక్రియను బస్తీ వాసులు పూర్తి చేసుకున్నారు. రాజ్య సభ ఎం.పీ డా లక్ష్మణ్ , జిల్లా ఇన్చార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ,ఇతర ప్రజా ప్రతినిధుల ప్రోటోకాల్ ప్రకారం,కలెక్టర్ మరియు ఇతర అధికారుల సమక్షంలో సమక్షంలో వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలు అందించనున్నమని కార్పొరేటర్ గారు అన్నారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో కలిసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ గారు,శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తీ అధ్యక్షుడు ఎన్. ఏళ్ళమ్, ఎం బి.కృష్ణ,నందు, జ్ఞానేశ్వర్,ఆనంద్ రావు, బలరాజ్,ఎల్చమ్మ,జయలక్ష్మి, అన్నపూర్ణ,సువర్ణ,భారతి, కన్యాకుమారి బస్తీ వాసులందరూ పాల్గొన్నారు.

# క్యాన్సర్ సర్జరీతో నయం సాధ్యం సమయానికి చికిత్సే కీలకం

## డా. హేమంత్ పరిగళ, సర్జికల్ ఆంకాలజిస్ట్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : భారతదేశంలో క్యాన్సర్ ప్రధాన ఆరోగ్య సవాలుగా మారింది. ప్రతి సంవత్సరం కొత్త క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. బ్రెస్ట్, సర్వైకల్, ఒరల్, కొలొరెక్టల్ మరియు లంగ్ క్యాన్సర్లు దేశవ్యాప్తంగా ఎక్కువగా కనిపిస్తున్న క్యాన్సర్లు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం దాదాపు 70,000కు పైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి, ఇందులో హైదరాబాద్ నగరం ముఖ్యమైన వాటాను కలిగి ఉంది. వైద్య విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, చాలామంది రోగులు ఇంకా ఆలస్య దశలోనే ఆసుపత్రులను సంప్రదించడం వల్ల చికిత్స క్లిష్టంగా మారి ఫలితాలు ఆశించినంత మంచిగా ఉండడం లేదు. క్యాన్సర్ వల్ల జరిగే మరణాలను తగ్గించడంలో సమయానికి గుర్తించడ ఎర్లీ డైరెక్షన్) కీలక పాత్ర పోషిస్తుంది. స్క్రీనింగ్ ద్వారా లక్షణాలు కనిపించకముందే క్యాన్సర్‌ను గుర్తించడం సాధ్యమవుతుంది. మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించడానికి మామోగ్రఫీ ఎంతో ఉపయోగపడుతుంది. సర్వైకల్ క్యాన్సర్ నివారణకు మరియు నిర్ధారణకు పాప్ స్మియర్ మరియు హెచ్ పి వి పరీక్షలు ముఖ్యమైనవి. పొగాకు వాడే వ్యక్తులకు ఒరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ తప్పనిసరి కాగా, 45 ఏళ్లు పైబడిన వారికి కొలొరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్ సిఫార్సు చేయబడుతుంది. ఈ సులభమైన పరీక్షలు క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే జీవనకాలాన్ని గణనీయంగా పెంచగలవు.అంతే కాకుండా క్యాన్సర్ నివారణ కూడా అత్యంత ముఖ్యమైన అంశం. సుమారు 4050 శాతం క్యాన్సర్లు జీవనశైలి మార్పులతో నివారించవచ్చు. అన్ని రూపాల్లో పొగాకు వినియోగాన్ని మానడం అత్యంత ప్రభావవంతమైన నివారణ చర్య. మద్యపానం పరిమితం చేయడం, పండ్లు మరియు కూరగాయలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పని వ్యాయామం చేయడం, శరీర బరువును నియంత్రించడం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. హెచ్ పి వి మరియు హెపటైటిస్ బి వంటి టీకాలు వైరస్ కారణంగా వచ్చే కొన్ని క్యాన్సర్లను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. క్యాన్సర్ చికిత్సలో శస్త్రచికిత్స (సర్జరీ) ప్రధాన స్థంభంగా ఉంటుంది ముఖ్యంగా ప్రారంభ దశలో గుర్తించినప్పుడు. అనేక తొలిదశ క్యాన్సర్లకు సర్జరీ ఒక్కటే సంపూర్ణ నయం అందించగలదు. మినిమల్లి ఇన్వేసివ్ మరియు లాపరోస్కోపిక్ క్యాన్సర్ సర్జరీల వంటి ఆధునిక శస్త్రచికిత్స విధానాల వల్ల నొప్పి తగ్గడం, ఆసుపత్రిలో ఉండే కాలం తగ్గడం, త్వరిత కోలుకోవడం మరియు మెరుగైన జీవన నాణ్యత సాధ్యమవుతోంది. నేటి సర్జికల్ ఆంకాలజీ లక్ష్యం క్యాన్సర్‌ను తొలగించడం మాత్రమే కాకుండా అవయవాల పనితీరును కాపాడటం కూడా. క్యాన్సర్‌ను భయపడాల్సిన వ్యాధిగా కాకుండా, సమయానికి గుర్తిస్తే నయం అయ్యే వ్యాధిగా చూడాలి. అవగాహన, సమయానికి స్క్రీనింగ్, నివారణ చర్యలు మరియు ఆధునిక క్యాన్సర్ సర్జరీలు కలిసి అనేక ప్రాణాలను కాపాడగలవు.**ఈ రోజు చేసే స్క్రీనింగ్ రేపటి ప్రాణరక్ష.** కారణం తెలియని గడ్డలు, రక్తస్రావం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, దీర్ఘకాలిక నొప్పిని నిర్లక్ష్యం చేయకండి ఆరోగ్యంగా ఉన్నా వయస్సుకు తగిన క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోండి అన్ని రూపాల్లో పొగాకు వినియోగాన్ని మానండి, మద్యపానాన్ని పరిమితం చేయండి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి, శరీర బరువును నియంత్రించండి హెచ్ పివి మరియు హెపటైటిస్ బి టీకాలను సమయానికి తీసుకోండి క్యాన్సర్ నిపుణుడిని తొందరగా సంప్రదించండి ఆలస్యం కాకుండా చికిత్సే ప్రాణరక్ష.

# కోర్ట్ కానిస్టేబుళ్ల అవినీతి వ్యవహారాలపై సైబరాబాద్ కమిషనర్‌కు కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఫిర్యాదు



కూకట్ పల్లి మేజర్ న్యూస్:కూకట్ పల్లి కోర్ట్ కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న కోర్ట్ కానిస్టేబుళ్ల అవినీతి వ్యవహారాలపై కూకట్ పల్లి బార్ అసోసియేషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎం. రమేష్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. గోవర్ధన్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలసి వినతిపత్రం సమర్పించింది. కూకట్ పల్లి కోర్ట్ కాంప్లెక్స్‌లోని పలు కోర్టుల్లో ఆయా పోలీస్ స్టేషన్ల నుంచి నియమితులైన కోర్ట్ కానిస్టేబుళ్లు అనేక సంవత్సరాలుగా అదే స్థానాల్లో కొనసాగుతూ పాతుకుపోయారని బార్ అసోసియేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది. దీని వల్ల కోర్టుల పరిధిలో అనుచిత కార్యకలాపాలు, అవినీతి పద్ధతులు పెరుగుతున్నాయని, న్యాయవ్యవస్థ ప్రతిష్టకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొంది. కోర్ట్ కానిస్టేబుళ్లపై అవినీతి ఆరోపణలకు సంబంధించి బార్ అసోసియేషన్‌కు తరచూ ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ పరిస్థితి న్యాయవాదులు, వాదీలు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నదని అధ్యక్షుడు పి. గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో కోర్ట్ కానిస్టేబుళ్ల వ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టి, కాలపరిమితి ప్రాతిపదికన వారిని మార్పు చేయాల్సిన అవసరం ఉందని కోరారు. ఈ అంశంపై డీసీపీ, ఏసీపీ తదితర ఉన్నతాధికారులతో పాటు సంబంధిత పోలీస్ స్టేషన్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు ఇతర సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని బార్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. న్యాయవ్యవస్థలో పారదర్శకత, ప్రజల నమ్మకం నిలబెట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ కమిషనర్‌ను కోరింది.

# జేఎన్‌టీయూహెచ్ 14వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా పొందిన కరుణ రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్: జనగాం జిల్లా బచ్చన్న పేట మండలం కట్కూర్ గ్రామానికి చెందిన కరుణ రెడ్డి, కూకట్‌పల్లిలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంహైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్)లో రసాయన శాస్త్ర విభాగంలో పూర్తి కాల పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పట్టాను సాధించారు. జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన 14వ స్నాతకోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాను స్వీకరించారు. కరుణ రెడ్డి "ఇండోల్, థియాజో లోపైరిడిన్ ఆధారిత హెటెరోసైక్లిక్ సమ్మేళనాల రూపకల్పన, సంశ్లేషణ, లక్షణ నిర్ధారణ జీవ శాస్త్రీయ అధ్యయనాలు" అనే అంశంపై ప్రొఫెసర్ చిట్టిరెడ్డి వెంకటరమణ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించి డాక్టరేట్ పూర్తి చేశారు. ఇంతకుముందు జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ పూర్తి చేసిన కరుణ రెడ్డి, విశ్వవిద్యాలయ టాపర్‌గా నిలిచి 7వ స్నాతకోత్సవంలో బంగారు పతకాన్ని అందుకోవడం విశేషం. యూనివర్సిటీ టాపర్‌గా నిలిచిన నేపథ్యంలో భారత ప్రభుత్వ విజ్ఞాన శాస్త్ర సాంకేతిక విభాగం (డీఎస్టీ) నుంచి ప్రతిష్టాత్మక 'ఇన్‌స్పైర్ ఫెలోషిప్'కు ఎంపికయ్యారు. డీఎస్టీ ఫెలోషిప్ సహకారంతో ఐదేళ్లపాటు రసాయన శాస్త్రంలో పరిశోధనలు నిర్వహించి డాక్టరేట్ సాధించారు. కరుణ రెడ్డి భర్త రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, జేఎన్‌టీయూహెచ్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ శాడగొండ కరుణాకర్ రెడ్డి కాగా, ఆయన కూడా 2014లో ఇదే జేఎన్‌టీయూహెచ్ నుంచి గణిత శాస్త్రంలో డాక్టరేట్ పట్టాను 5వ స్నాతకోత్సవంలో పొందారు. ఒకే విశ్వవిద్యాలయం నుంచి భార్యాభర్తలు ఇద్దరూ డాక్టరేట్ పట్టాలు పొందడం విశేషంగా పలువురు అభినందిస్తున్నారు. కరుణ రెడ్డికి డాక్టరేట్ పట్టా లభించిన సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ ఉన్నతాధికారులు, సంబంధిత విభాగ అధ్యాపకులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, వివిధ విద్యార్థి సంఘాలు, మిత్రబృందం హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

# కార్పొరేట్ విద్యా మాఫియాకు పోలీసుల మద్దతా..?

### ఫిట్జీ ప్రచారం చేసిన పోలీస్ అధికారి అశోక్ పవార్‌పై చర్యలు తీసుకోవాలి:

### ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫిట్జీ విద్యాసంస్థకు ప్రచారం నిర్వహించిన పోలీస్ అధికారి అశోక్ పవార్‌పై విచారణ జరిపి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి బృందం శనివారం డీజీపీ కార్యాలయంలో ఆడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌కు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వ హోదాలో ఉన్న పోలీసులు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రచారం చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని అన్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమే కాకుండా, బి ఎన్ ఎస్ సెక్షన్ 166, 168 కింద శిక్షార్హమైన నేరమని పేర్కొన్నారు. అలాగే ఆర్టిఈ చట్టం2009 సెక్షన్ 13కు విరుద్ధంగా విద్యను వ్యాపారంగా మార్చే ప్రయత్నమని విమర్శించారు.పోలీసుల ద్వారా జరిగే ప్రచారం ప్రజల్లో భయం సృష్టించి, కార్పొరేట్ విద్యా మాఫియాకు అనుకూలంగా వ్యవస్థను మలిచే కుట్రగా భావించాల్సి ఉంటుందని అన్నారు. ఈ ఘటనపై పాఠశాల విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత పోలీస్ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఫిట్జీ స్కూల్ యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యుడు కళ్యాణ్ పాల్గొన్నారు

# కార్మికుల రక్తం పీల్చేందుకే లేబర్ కోడ్లు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శ్రమ దోపిడీకి చట్టబద్ధత కల్పించేందుకే మోడీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే ఏసురత్నం తీవ్రస్థాయిలో విమర్శించారు. కార్మికుల ఉద్యోగ భద్రతను హరించి, యజమానుల ఇష్టారాజ్యానికి తలుపులు తెరవడమే లేబర్ కోడ్ల అసలు ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్ బండ్ లిబర్టీ ఏఐటియుసి కార్యాలయం ముందు వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులు రక్తం చిందించి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికులను నిర్బంధిత బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులంతా ఏకమై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ సంఘం అధ్యక్షులు కే.రవికిషోర్, ప్రధాన కార్యదర్శి ఎం.శివకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.జయకిషోర్, ట్రెజరర్ మహేష్ కుమార్, బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ బండారి శ్రీకాంత్, పోచయ్య, కాలిద్, తదితర నాయకులు పాల్గొన్నారు.



హోప్ అఫ్ ది నేషన్: హోప్ ఆఫ్ ది నేషన్ ఆంగ్ల పుస్తకాన్ని విశ్రాంత చీఫ్ ఇంజనీర్( విద్యుత్) ఆళ్ళ రామ కృష్ణ రచించారు. ఈ పుస్తకాన్ని ఎం పి మల్లు రవి ఆవిష్కరించారు.రాహుల్ గాంధీ వ్యక్తిత్వం భారత్ జోడో యాత్ర వారసత్వంగా వచ్చిన రాజకీయ పరిణితి తదితర అంశాలను భావి ప్రధానిగా రాహుల్ ఎదుగుతున్న తీరు ప్రజాభిమానం – లను ఆళ్ళ రామకృష్ణ ఈ పుస్తకంలో వివరించిన తీరును ఎంపి అభినందించారు .కాంగ్రెస్ అభిమానిగా జోడో యాత్రలో రాహుల్ తో సాన్నిహిత్యమె ఈ పుస్తక రచనకు స్ఫూర్తి అని ఆళ్ళ రామకృష్ణ పేర్కొన్నారు:

**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# సైబరాబాద్ కమిషనరేట్‌లో రివార్డ్ మేళా

● ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు రివార్డులు,ప్రశంసా పత్రాలు అందజేసిన సీపీ డా.ఎం.రమేష్





కొండాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ సైబరాబాద్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పిపిలు/అడ్ల.పిపి/ఎపిపి, ఐఓలు, ఎస్‌హెచ్‌ఓలు, లైజన్ అధికారులు కోర్టు కానిస్టేబుల్ అధికారులతో రివార్డ్ మేళా నిర్వహించారు.12 కేసులలో విశిష్ట సేవలందించిన 15 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లు/అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,17 మంది ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు,19 మంది కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లు,13 మంది లైజన్ ఆఫీసర్లు ఈ సమావేశానికి 64 మందికి పైగా అధికారులు హాజరయ్యారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయంతో సాక్షులకు బ్రీఫింగ్ ఆధారాలను రక్షించే మొత్తం ప్రక్రియను విశ్లేషించారు. మంచి పని చేసిన పిపిలు/అడిషనల్ .పిపి/ఎపిపి, ఐఓలు, ఎస్‌హెచ్‌ఓలు, లైజన్ అధికారులు కోర్టు కానిస్టేబుల్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.దీనికి అన్ని జోనల్ డీసీపీలు, అదనపు డీసీపీ క్రైమ్స్, సైబరాబాద్ నగర ఏసీపీలు కూడా హాజరయ్యారు.అనంతరం క్రిమినల్ కేసులో దోషులుగా నిర్ధారణ అయినందుకు అన్ని సిడిఓలు, ఐఓ లు, ఎం పి పి లు,పిపి లను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ అభినందించారు. పోక్సో , హత్య, ఆర్థిక నేరం, దోపిడీ, చైన్ స్నాచింగ్ దోపిడీకి సంబంధించిన కేసులలో దోషులుగా నిర్ధారణ రేటును పెంచడం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. నేరారోపణ రేటును మెరుగుపరచడానికి జోనల్ డీసీపీ లు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తో నెలవారీ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అధిక ప్రభావం చూపే కేసులపై ఖచ్చితమైన దర్యాప్తు క్రమం



తప్పకుండా తదుపరి చర్యల అవసరాన్ని వివరించారు. నేరారోపణ రేటును పెంచడంలో, ముఖ్యంగా జీవిత ఖైదు కేసుల్లో వారి అత్యుత్తమ కృషిని గుర్తించి పీపీ లు/అడిషనల్ పీపీ,ఎంపీపీలు,ఐఓలు,ఎస్ హెచ్‌ఓ లు , లైజన్ ఆఫీసర్లు వంటి కీలక సహకారులకు సీపీ డా. ఎం. రమేష్ ప్రశంసలు రివార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వి. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. మంజులా దేవి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, శేరిలింగంపల్లి డీసీపీ చి. శ్రీనివాస్, ఐపీఎస్, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, మెడ్చల్ ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్, క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, ఎస్బీ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్, మాధాపూర్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, డబ్ల్యూ ? సిఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కర్నం, కార్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ తదితర అధికారులు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే రక్షణ : సిఐ శ్రీనివాసులు




సనత్ నగర్, మేజర్ న్యూస్:పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సనత్‌నగర్ సీఐ శ్రీనివాసులు సూచించారు.శనివారం సనత్‌నగర్‌లోని వింధ్య బులియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య ఆహ్వానితులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 40 మంది సిబ్బందికి,ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు సైబర్ నేరగాళ్ల మాయోపాయాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఏ బ్యాంక్ అధికారి లేదా పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా ఓటీపీ లేదా పాస్‌వర్డ్ అడగరని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సీఐ హెచ్చరించారు.ముఖ్యంగా ఇటీవల విస్తృతంగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ వంటి ఫోన్ కాల్స్‌కు భయపడాల్సిన అవసరం లేదని, అటువంటి అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.అనవసరమైన మొబైల్ యాప్‌లను డౌన్లోడ్ చేయవద్దని, అధిక వడ్డీలు ఆశచూపే లోన్ యాప్‌ల ఉచ్చులో పడొద్దని సిబ్బందిని కోరారు. సైబర్ నేరాలతో పాటు సమాజంలో వేగంగా విస్తరిస్తున్న గంజాయి వినియోగం, ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల కలిగే అనర్థాల గురించి కూడా వివరించారు. యువత, ఉద్యోగులు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వింధ్య బులియన్ ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సకల కళల సమాహారం హరికథ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : హారి కథలు లో నృత్యం సంగీతం నటన సాహిత్యం కలగలసిన కళల సమాహారం అని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నూతి రామమోహన్ రావు అన్నారు. కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో డాక్టర్ కె వి రమణ జన్మ దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తున్న హారి కథా సప్తాహంలో భాగంగా నాయని కృష్ణ కుమారి(పొద్దుటూర్) భాగవతారిణిచే భక్త కుచేల హారి కథా గానం రస రమ్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జస్టిస్ రామ మోహన రావు మాట్లాడుతూ.. రమణా చారి సహృదయంతో హారి కథ బుర్ర కథ కళా కారులతో పాటు తెలంగాణ జాన పద కళాకారులని ప్రోత్సహిస్తూ.. హరికథ కళల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో డాక్టర్ రమణ కెవి రమణ చారి, రాయసం వెంకట రామయ్య, కిన్నెర సంస్థ కార్యదర్శి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో బీజేపీపై పెరుగుతున్న విశ్వాసం : నర్వ పవన్ కుమార్

**ఎల్లంపేట్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అనుకూల స్పందన**

కూకట్ పల్లి మేజర్ న్యూస్: మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 10వ వార్డులో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుప్రియ గౌడ్‌కు మద్దతుగా కూకట్‌పల్లి బీజేపీ నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టిన నాయకులు, బీజేపీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు నర్వ పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల్లో బీజేపీపై పెరుగుతున్న విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం తథ్యమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీలో మార్పు కోరుకుంటున్న ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, అభివృద్ధి, పారదర్శక పాలనకు బీజేపీనే



సరైన ప్రత్యామ్నాయమని నాయకులు పేర్కొన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి అనుకూల స్పందన లభించిందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీకర రావు, తోట రమేష్, వినోద్ గౌడ్, ఆకుల రాము, లహరి సూరిబాబు, ప్రేమ్, శాస్త్రి రమణి, ప్రవీణ్, చిరంజీవి సహా పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతలపై కేసులు నమోదు చేయాలి: ఆకుల సతీష్



దుండిగల్ మేజర్ న్యూస్ : జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ముందు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ధర్నా నిర్వహించి పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, అలాగే ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితర నాయకులపై తక్షణమే కేసులు నమోదు చేయాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలకు స్థానం ఉన్నప్పటికీ, ఎన్నికల సమయంలో పోలీస్ స్టేషన్‌ను ముట్టడి చేసి విధులకు ఆటంకం కలిగించడం తీవ్ర నేరమని అన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా చిన్నపాటి ఫిర్యాదులకే పోలీసులు వెంటనే కేసులు నమోదు చేస్తున్నారని, అయితే ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకు బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేయడం పూర్తిగా చట్ట విరుద్ధమని విమర్శించారు. అదేవిధంగా 2021 డిసెంబరులో దుండిగల్ బీజేపీ ఉపాధ్యక్షుడు కీర్తిశేషులు మురళిపై జరిగిన దాడి ఘటనలో ప్రధాన నింది తులపై చర్యలు తీసుకోకుండా, రాజకీయ ఒత్తిళ్లతో బాధితులపై, బీజేపీకి చెందిన ఏడుగురు నాయకులపై కేసులు నమోదు చేయించిన విషయం ప్రజలకు తెలిసిందేనని గుర్తు చేశారు. అప్పట్లో బీజేపీ నాయకులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టినందుకు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించిన బిఆర్ఎస్ నాయకులే ఇప్పుడు అదే



విధంగా వ్యవహరించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆరోపించారు. ఎన్నికల సమయంలో చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, పార్టీ భేదం లేకుండా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసులు తక్షణమే కేసులు నమోదు చేసి న్యాయం చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఐసీసీ గోల్డ్ అవార్డు అందుకున్న కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ

**- ఎనర్జీ ఎఫిషియెన్సీ, గ్రీన్ ఎనర్జీలో ప్రతిభ**




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ (కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ఈఎఫ్ ) గ్రీన్ ఎనర్జీ మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీ విభాగంలో అకడమిక్ రంగంలో ప్రతిభకు గాను ప్రతిష్ఠాత్మక ఐసీసీ గోల్డ్ అవార్డును అందుకుంది. ఈ అవార్డును భారతీయ వాణిజ్య మండలి కేంద్ర నూతన మరియు పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ మరియు డెలాయిట్ సహకారంతో నిర్వహించిన 6వ గ్రీన్ ఊర్జా ? ఎనర్జీ ఎఫిషియెన్సీ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రదానం చేశారు. ఈ గౌరవ పురస్కారం న్యూఢిల్లీలో నిర్వహించిన 14వ గ్రీన్ ఎనర్జీ సమ్మిట్ "డాన్ ఆఫ్ ఎ న్యూ ఎరా" సందర్భంగా ప్రదానం చేయబడింది. కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ తరఫున రిజిస్ట్రార్ డా. కె. సుబ్బారావు ఈ అవార్డును స్వీకరించారు. ఇది యూనివర్సిటీ స్థిరమైన అభివృద్ధి మరియు స్వచ్ఛ శక్తి నాయకత్వ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. ఈ అవార్డు గ్రీన్ ఎనర్జీ విద్య, పరిశోధన, నవోత్తేజం (ఇన్నోవేషన్) మరియు స్థిరమైన క్యాంపస్ అమలులో కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ చూపుతున్న సమగ్ర నిబద్ధతకు గుర్తింపుగా లభించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అమలు చేసిన ప్రభావవంతమైన శక్తి కార్యక్రమాల్లో భాగంగా 3.854 మెగావాట్ల సామర్థ్యంతో సౌర మరియు వాయు పునరుత్పాదక శక్తి వ్యవస్థలను ఏర్పాటు చేసి, యూనివర్సిటీ మొత్తం విద్యుత్ అవసరాల్లో సుమారు 48 శాతంను పునరుత్పాదక శక్తి ద్వారా సమకూరుస్తోంది. అదనంగా, విస్తృత స్థాయిలో ఎల్ఈడి మరియు బీఎల్డీసీ రిట్రోఫిట్లు, స్మార్ట్ లైటింగ్ సిస్టమ్స్, శక్తి సామర్థ్యం గల హెచ్‌వీఏసీ మౌలిక సదుపాయాలు, గ్రీన్ భవనాలు, రియల్ టైమ్ ఎనర్జీ మానిటరింగ్ వంటి చర్యలు అమలు చేయడం ద్వారా నిరంతర శక్తి ఆదా మరియు కొలిచే విధమైన పర్యావరణ ప్రయోజనాలు సాధిస్తోంది. ఈ సందర్భంగా కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్రి. కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ,"స్థిరత్వం అనేది ఒక విడిపరిచిన కార్యక్రమం కాదు. అది విద్య, పరిశోధన మరియు సంస్థాగత ఆచరణలో భాగంగా ఉండాల్సిన సమిష్టి బాధ్యత. ఈ గుర్తింపు గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ఎఫిషియెన్సీ మరియు వాతావరణానికి అనుకూలమైన అభివృద్ధిపై మా దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. జాతీయ మరియు అంతర్జాతీయ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అర్థవంతమైన తోడ్పాటు అందించాలనే మా సంకల్పాన్ని ఇది మరింత బలపరుస్తోంది," అని తెలిపారు. ఈ గౌరవం యూనివర్సిటీ నాయకత్వం, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు మరియు సిబ్బంది సమిష్టి కృషికి ప్రతిబింబం. ముఖ్యంగా అకడమిక్ మరియు పరిపాలనా వ్యవస్థల్లో స్థిరత్వాన్ని ఏకీకృతం చేయడంలో ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగం కీలక పాత్ర పోషించింది. విద్య ఆధారిత నవోత్తేజం మరియు బాధ్యతాయుతమైన క్యాంపస్ ఆచరణల ద్వారా స్వచ్ఛ శక్తి పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లేందుకు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ కట్టుబడి ఉంది. గత మూడు సంవత్సరాల్లో ఈ నిరంతర కృషికి ఫలితంగా కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ అనేక జాతీయ మరియు రాష్ట్రస్థాయి పురస్కారాలను సైతం అందుకుంది. వాటిలో జీఆర్ఐహెచ్ఏ 5-స్టార్ గ్రీన్ బిల్డింగ్ సర్టిఫికేషన్, స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డ్స్ (గోల్డ్), ఈఐఐ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్ గుర్తింపు, ఆల్-ఇండియా స్మార్ట్ క్యాంపస్ అవార్డు, టీఈఆర్ఐ వాటర్ సస్టైనబిలిటీ అవార్డు, అలాగే గ్రీన్ ఎనర్జీ మరియు ఎనర్జీ ఎఫిషియెన్సీలో అకడమిక్ ప్రతిభకు ఐసీసీ గోల్డ్ అవార్డు ఉన్నాయి.

## అరుణ్ ఐస్‌క్రీమ్స్ హైదరాబాద్‌లో 5,000 మంది పిల్లలతో గిన్నిస్ వరల్డ్ రికార్డ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి :భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన మరియు విశ్వసనీయమైన ఐస్‌క్రీమ్ బ్రాండ్ అయిన అరుణ్ ఐస్‌క్రీమ్స్, హైదరాబాద్‌లో 5,113 మంది పిల్లలను ఒకే వేదికపై సమీకరించి, ప్రపంచంలోనే అతిపెద్ద ఐస్‌క్రీమ్ సోషల్ పార్టీ నిర్వహించడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సొంతం చేసుకుంది. ఈ ప్రత్యేకమైన మరియు ఆనందోత్సాహభరితమైన కార్యక్రమంలో భాగంగా, పిల్లలు రియల్ మిల్క్ మరియు క్రీమ్‌తో తయారైన అరుణ్ ఐస్‌క్రీమ్స్ బ్లాక్‌కరెంట్ ? స్ట్రాబెర్రీ బార్లు, కారామెల్ సాండ్‌విచ్, చాక్లెట్ కోన్స్‌ను ఆస్వాదించారు. పాల్గొన్న పిల్లలు నిరంతరం 30 నిమిషాల పాటు ఐస్‌క్రీమ్ తింటూ ఈ రికార్డును సాధించారు. ఈ సందర్భంగా హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ ఆర్.జి. చంద్ర మోగన్ మాట్లాడుతూ, "5,000 మందికి పైగా పిల్లలు కలిసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సృష్టించడం నిజంగా మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చే క్షణం. మా ప్రయాణం ఎప్పుడూ నాణ్యతపై ఉన్న నిబద్ధతతో పాటు, ఐస్‌క్రీమ్ అందించే సాదా ఆనందాన్ని ప్రతి ఒక్కరికీ పంచడమే లక్ష్యంగా సాగుతోంది" అని తెలిపారు. ఇంతకు ముందు ఈ రికార్డ్‌ను 2019 జనవరి 30న ఇటలీలోని సలెర్నో నగరంలో యూనిలీవర్ ఇటలీ సంస్థ 962 మంది పాల్గొనగా నెలకొల్పింది. ఆ రికార్డును అధిగమించడం ద్వారా అరుణ్ ఐస్‌క్రీమ్స్ అంతర్జాతీయ స్థాయిలో కీలక మైలురాయిని సాధించింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన నార్సింగి పోలీసులు



గండిపేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి07) రోడ్డు భద్రత మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు శనివారం బండ్లగూడ డివిజన్ పరిధిలో కేకే కన్వెన్షన్, కాళీ మందిర్ ప్రధాన కూడలిలో ఇన్స్పెక్టర్ జి.హరికృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించిన నార్సింగి పోలీసులు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వచ్చే వాహనాలను తనిఖీలు చేసి మోటారు వాహనాల చట్టంలోని నిబంధనల ప్రకారం నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ... ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయడం వలన జరిగే ప్రమాదాల గురించి వాహనదారులకు అవగాహన కల్పించామన్నారు. సన్ సిటీ గణేష్ దేవాలయం, కాళీ మందిర్ ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని వెల్లడించారు. చాలామంది వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించకుండా రాంగ్ రూట్ డ్రైవింగ్ చేస్తున్నారన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ వల్ల కలిగే తీవ్రమైన నష్టాల గురించి అవగాహన కల్పించామన్నారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ రాంగ్ రూట్లో వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ వలన వారి ప్రాణాలతో పాటు ఇతర వాహనదారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మహేందర్, పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పన : మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నానని కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. శనివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూ నగర్ మూడు కమాన్ ల వద్ద 42 లక్షల రూపాయలతో నిర్మించతల పెట్టిన బాక్స్ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

▶▶ సర్పంచ్ బైరు కొండల్‌రెడ్డి ▶▶ సెవన్‌స్టార్ ఆసుపత్రి సౌజన్యంతో వైద్యశిబిరం




కందుకూరు, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 07): ఉచిత వైద్యశిభిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బైరు కొండల్‌రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని జైత్వారంలో సెవెన్ స్టాస్ మల్టీస్పెషాలిటీ హస్పిటల్ మేనిజింగ్ డైరెక్టర్ డాక్టర్.శేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. శిభిరాన్ని సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ..ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఉచిత వైద్య శిభిరాలను గ్రామీణ ప్రజలకు దోహదం చేస్తాయని తెలిపారు.అభివృద్ధిలో పార్టీల కతీతంగా భాగస్వామ్యం కావాలని కోరారు. గ్రామస్తుల సహకారంతో మరిన్ని సేవాకార్యక్రమాలను చేపట్టాడానికి గ్రామ పంచాయతీ సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఇట్టి శిభిరంలో ఉచిత వైద్యం అందించి 250 మందికి మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్.సతీష్, డాక్టర్ సాహుల్, లింగం, దేవా, సాయివరణ్, రమేష్, అనిత,స్నేహితతో పాటు, ఉపసర్పంచ్ డేరంగుల నవీన్, వార్డు సభ్యులు మల్లెల రేవంత్, కుమ్మరి మధుకర్, కుమ్మరి రాజశేఖర్,లక్ష్మని నవీన్‌కుమార్, శేరిగూడెం లక్ష్మమ్మ, ఒర్సు సత్యనారాయణ, సంగెం మమత, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ బైరు జగన్‌మోహన్‌రెడ్డి, ఒర్సు శంకర్, సిద్దేశ్వర్ గౌడ్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నామ్సపల్లిలో ఘనంగా సిజిఆర్ ద్వితీయ వార్షికోత్సవం

★ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, హార్టీకల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ రాజారెడ్డిలు






కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07): వ్యవసాయరంగం సంక్షోభంలో ఉన్న ప్రస్తుత పరిస్థితిలో రైతులు పెట్టుబడి లేని లేదా పరిమిత పెట్టుబడితో కూడిన వ్యవసాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం అన్నారు. రైతులకు పెట్టుబడి భారాన్ని తగ్గిస్తూ ఆదాయాన్ని పెంచుకునేలా వర్తమానంలో వ్యవసాయం ఉండాలని, అది అంత సులభం కాదని, ప్రకృతి వ్యవసాయం ను రైతులు ఉద్యమంగా భావించి మళ్ళీ పూర్వ స్థితికి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కడ్తాల్ మండలం అన్నామ్సపల్లిలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగ కార్యక్రమంలో రెండో రోజు శనివారం ఎమ్మెల్సీ కోదండరాం, ఆచార్య కొండా లక్ష్మణ్ హార్టీకల్చర్ యూనివర్సిటి వైస్ చాన్స్‌లర్ రాజారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ వ్యవసాయం సంక్షోభం లోకి నెట్టబడిన ప్రస్తుత పరిస్థితిలో ప్రకృతి వ్యవసాయం, దేశీ విత్తనాల సంరక్షణ ఎంతో కీలకమన్నారు. ఈ దిశగా ప్రభుత్వాలు తగిన వ్యవసాయ విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.